క్లుప్తంగా

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



జక్రాన్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ముద్ర రుణాలను వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బ్రహ్మానందం సూచించారు. మండలంలోని మనోహరాబాద్, కలిగోట్ గ్రామాల్లో బుధవారం కేంద్రం ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కలిగోట్‌లో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జెడ్పీటీసీ తనుజా రెడ్డి, సర్పంచ్‌లు గంగాధర్, చేతనరెడ్డి, ఏపీఎం రవీందర్‌రెడ్డి, ఏపీవో రవి, ఏవో దేవిక, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.

జలాల్పూర్‌లో వైద్యశిబిరం

నిజామాబాద్ రూరల్: మండలంలోని జలాల్పూర్ గ్రామంలో బుధవారం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ నిజామాబాద్ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. సంఘ ప్రతినిధులు సైదులు, గణేష్, సురేష్ గౌడ్, శంకుర్ అశోక్, షైక్ షాధుల్లా, వెంకట్‌రెడ్డి, మధు, నందిగామ లక్ష్మణ్, సతీష్, హేమంత్, రాజేశ్వర్, రవీందర్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి




నిజామాబాద్ రూరల్: గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాతో పాటు, హరితహారం మొక్కల పెంపకంపై శ్రద్ధచూపాలని రూరల్ ఎంపీడీవో మల్లేష్ తెలిపారు. రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. గ్రామాల్లోని పల్లెప్రకృతి వనాల్లో 10వేల చొప్పున మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో ఉండి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎంపీవో మధురిమ, మండల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వార్డు సభ్యుల వినతి



ఇందల్వాయి: గ్రామపంచాయతీకి సంబంధించిన గిఫ్ట్ భూమిని ఉప సర్పంచ్ రాజేందర్ పేరు నుంచి గ్రామ పంచాయతీపై రిజిస్ట్రేషన్ చేయాలని బుధవారం వార్డు మెంబర్లు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. వార్డు సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో వేంచర్స్ వేసివారు గ్రామ పంచాయతీకి 10శాతం భూమి న్యాయపరంగా ఇవ్వాల్సిన స్థలాన్ని ఎవరు కేటాయించలేదన్నారు. గ్రామ ఉప సర్పంచ్ ఇచ్చిన తర్వాతే మేము ఇస్తామని వారు చెబుతున్నారని, వెంటనే ఉప సర్పంచ్ రాజేందర్ తన వెంచర్‌కి సంబంధించి పది శాతం భూమిని గ్రామ పంచాయతీకి కేటాయించాలన్నారు.

26న సీపీఐ ఆవిర్భావ వేడుకలు



ఖలీల్‌వాడి: జిల్లాలో ఈనెల 26న సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని, ఈసందర్భంగా నగర, పట్టణ, మండల, గ్రామ స్థాయిలలో సీపీఐ అరుణ పతాకలను ఎగురవేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. వేడుకల్లో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నాయకులు ఓమయ్య, అనిల్,రమేష్,రాధాకుమార్ ఉన్నారు.

పశు వైద్యశిబిరం

రుద్రూర్: మండలంలోని సులేమాన్‌నగర్‌లో వెటర్నరీ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 15 దూడలకు నట్టల నివారణ మందు వేశారు. 14 పాడి పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, 31 పశువులకు సాధారణ చికిత్స చేశారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి సంతోష్ రెడ్డి, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.1 నల్లా కనెక్షన్లు పక్కదారి

- వ్యాపార వాణిజ్య సంస్థల్లో జలచౌర్యం
- మున్సిపల్ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న అధికారులు



నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి అధికారుల నిర్లక్ష్యం కారణంగా గండిపడుతోంది. పేదలకు అందించాల్సిన రూపాయికే నల్లా కనెక్షన్‌ను వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు అధికారులు అక్రమంగా అందిస్తూ, తమ జేబులు నింపుకొంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలో 60 డివిజన్లు ఉండగా అధికారికంగా మంచినీటి కుళాయిలు 25వేలు, అనధికారింగా 20వేల వరకు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదలకు, తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారికి 1రూపాయికే నల్ల కనెక్షన్ ఇవ్వాలి. తెల్ల రేషన్‌కార్డు లేకుంటే రూ.7వేల ఫీజు, కమర్షియల్ అయితే(వ్యాపారవాణిజ్య సంస్థలు)రూ.50వేల నుంచి రూ.1లక్షా 50వేలకు పైగా ఫీజుతోపాటు అదనపు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ కొంతమంది ఇంజనీరింగ్ సెక్షన్‌లో అధికారులు, సిబ్బంది కొన్నేళ్లుగా అక్రమంగా తమ జేబులు నింపుకొని గృహాలకు ఇచ్చే అనుమతి కాస్త కమర్షియల్‌గా కనెక్షన్లు ఇస్తు కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో నగరంలో అక్రమ కనెక్షన్లు పెరిగిపోతునే ఉన్నాయి. అయినా పర్యవేక్షణ చేయాల్సిన పైస్థాయి అధికారులు ఎవరికి వారు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

నగరంలో 3వేలకు పైగా వాణిజ్య సంస్థలు..

నగరంలో మరోరకం దందాకు కూడా మున్సిపల్ సిబ్బంది తెరతీశారు. నగరంలో సుమారుగా 3వేలకు పైగా వ్యాపార వాణిజ్య సంస్థలున్నాయి. హోటళ్లు, ఆస్పత్రులు, దుకాణాలు, కళాశాలలు ఇలాంటివన్నీ కమర్షియల్ కిందికి వస్తాయి. అయితే వ్యాపార సంస్థలకు నీటి కనెక్షన్ అంటే హాఫ్ ఇంచ్‌కు రూ. 50వేలు, మూడో వంతు రూ. 90వేలు, ఒక్క ఇంచ్‌కు రూ. 1లక్ష 50వేలఫీజు డిపాజిట్ చేయాలి. ఇంత డిపాజిట్ చేయకుండా ఇంటి కుళాయి పేరుతో కనెక్షన్ తీసుకొని, దానిని కమర్షియల్‌గా వాడుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో కూడా పర్యవేక్షణ చేయని స్థితిలో ఇంజినీరింగ్ సెక్షన్ అధికారులున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ఒక్కసారి పరిశీలన చేపడితే వాస్తవాలతో పాటు అక్రమ నీటి కుళాయిల లెక్క బయటకు రావడంతో పాటు మున్సిపల్‌కు ఆదాయం వచ్చే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

- బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రూరల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులను అధికార పార్టీ నాయకులు, అధికారులు ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, తనతోపాటు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరశివారులోని మహాలక్ష్మీ నగర్ కాలనీలోగల తన నివాసంలో బుధవారం బాజిరెడ్డి గోవర్ధన్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఎన్నికల ఓటమిపై లోతుగా విశ్లేషించారు. ఓటమికి గల కారణాలు, లోపాలపై సమీక్షించారు. అనంతరం బాజిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో తన కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బీఆర్‌ఎస్‌కు ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తనకు గెలుపోటములు కొత్తేమీ కాదని, భయపడొద్దని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమించాలని, కార్యకర్తలపై రాజకీయ కక్షలకు పాల్పడితే ఊరుకోబోమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులందరూ కలిసి ఒకరిని ఎంపిక చేస్తే బీ–ఫామ్ ఇస్తామని, గెలిచినా, ఓడినా మనతోనే ఉండే వారిని ఎంపిక చేయాలని సూచించారు.

శ్వేతపత్రం విడుదల ఓ డ్రామా..

రాష్ట్రంలో అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక శ్వేత పత్రం విడుదల చేయడాన్ని బాజిరెడ్డి గోవర్ధన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజలు కోరుకున్న విధంగా ప్రభుత్వాన్ని నడపాలంటే అప్పులు తప్పవని, అప్పులు చేయకుండా కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు ఎలా అమల్జేస్తారని ప్రశ్నించారు. డీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు సుమలతా గోపాల్‌రెడ్డి, మాన్‌సింగ్, రమేష్ నాయక్, అనూష ప్రేమ్‌దాస్, లతా కన్నీరాం, నల్ల సారిక, కుంచాల విమల రాజు, నాయకులు బాగారెడ్డి, నరేష్ నాయక్, రాజేందర్ పాల్గొన్నారు.

క్రీడా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా



జగదీశ్‌యాదవ్‌ను కలిసిన జిల్లా నాయకులు

నిజామాబాద్‌నాగారం: జిల్లా ఒలింపిక్ సంఘానికి, అన్ని క్రీడా సంఘాల అభివృద్ధికి తన సహకారం ఉంటుందని రాష్ట్ర ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జగదీశ్‌యాదవ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియం ఒలింపిక్ భవనంలో జగదీష్‌యాదవ్‌ను బుధవారం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, సెపక్ తక్రా జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాధరి సంజీవ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జగదీష్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని క్రీడా సంఘాలతో కలిసి క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఒలింపిక్ సంఘానికి సూచించారు. సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి, స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమేష్, రంగారెడ్డి జిల్లా ఒలింపిక్ అధ్యక్షుడు మనోహర్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శోభన్ ఉన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలి



కలెక్టర్‌ను సన్మానించి, వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

సుభాష్‌నగర్: నగరంలోని పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొనసాగుతున్న వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు వసతి సరిపోవడం లేదని, అదనపు వసతి, సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు కోరారు. ఈమేరకు బుధవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును సన్మానించి, వారు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు స్థలం సరిపోవడం లేదన్నారు. డెంటల్, ఫిజియోథెరపీ, ఈసీజీకి సంబంధించిన విలువైన పరికరాలు వినియోగించేందుకు స్థలం లేక మూలనపడి ఉన్నాయన్నారు. కలెక్టర్ స్పందించి అదనపు వసతి కల్పిస్తామని హామీనిచ్చినట్లు రామ్మోహన్‌రావు తెలిపారు. పెన్షనర్స్ డే సందర్భంగా కలెక్టర్‌ను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. నాయకులు ఈవీఎల్ నారాయణ, ప్రసాదరావు, సిర్ప హన్మాండ్లు, అందె సాయిలు, ఆజాద్, తదితరులు ఉన్నారు.

జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

సిరికొండ: జాతీయ స్థాయి హాకీ పోటీలకు తూంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ నాగేష్ బుధవారం తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 24 నుంచి 30వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు భరత్, శివకాంత్, శ్రీనిధి, జశ్విత, స్టాండ్‌బైగా అఖిల పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను సర్పంచ్ బాలమణిమల్లేష్, ఎంపీటీసీ లింగం, హెచ్‌ఎం రాములు, ఎస్‌ఎంసీ చైర్మన్ లావణ్య, వీడీసీ సభ్యులు, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగారెడ్డి, రమణ అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థి సిద్దార్థ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. నిర్మల్‌లో ఈనెల 21నుంచి 23వరకు జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–17పోటీల్లో సిద్దార్థ పాల్గొంటాడని తెలిపారు.

నిజామాబాద్‌నాగారం/సిరికొండ: సిరికొండ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ ప్రశాంత్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు చిన్నా (షార్ట్‌పుట్), నితిన్ (జావెలిన్ త్రో) బంగారు పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే రాహుల్(లాంగ్‌జంప్), ప్రశాంత్(షాట్‌పుట్)–రజత, విగ్నేష్–లాంగ్‌జంప్‌లో)కాంస్య పతకం విద్యార్థులను ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇందల్వాయి: రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు ఇందల్వాయి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 21నుంచి 23 వరకు హనుమకొండలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు విష్ణు, సురేష్ పాల్గొంటారని హెచ్‌ఎం భాగ్యలక్ష్మి తెలిపారు. ఉపాధ్యాయులు నాగరాణి, లక్ష్మీనాథం, శైలజ, గోపి, స్వప్న, సుజాత, రాజకుమార్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి తైక్వాండో అండర్–17 పోటీలకు వైశ్నవి అక్షర శ్రీనిధిని ఎంపికయ్యారు. ఈసందర్భంగా విద్యార్థినిని బుధవారం బస్వాగార్డెన్‌లో తైక్వాండో చైర్మన్ బస్వాలక్ష్మీనర్సయ్య, కోచ్ మనోజ్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆధ్యాత్మికం

వైభవంగా అయ్యప్ప పడిపూజ



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప ఉత్సవమూర్తులకు అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సిరికొండ, ధర్పల్లి మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప మాలధారులకు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్ట రత్నాల కల్లం హనుమాన్ మందిరం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో ఆశీర్వచన కార్యక్రమం, ఎల్లమ్మ ఆలయం నుంచి శ్రీ రత్నాల కల్లం హనుమాన్ ఆలయం వరకు దేవత విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో గణపతి, ఆంజనేయ, పార్వతీదేవి, నాగేంద్రుడు, సూర్యనారాయణ, శివలింగం, ధ్వజ స్తంభ, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శుక్రవారం యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ ప్రాణ పత్రిష్ఠ, ధృక్‌బలి, పూర్ణాహుతి హారతి, మంటప ఉద్వాసన కార్యక్రమాలు జరుగుతాయని, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమాలకు శ్రీ విద్యారణ్య భారతి స్వామి విచ్చేస్తున్నారన్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు, కార్పొరేటర్ న్యాలం రాజు, ఆలయ అధ్యక్షుడు ఒడ్డెపు ప్రభాకార్, రాంపురం సురేష్, కళ్యాణ్ మిట్టు, శ్రీనివాస్, రవి, నాగేందర్, అబ్బయ్య, వెంకటేష్, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని గాజుల్‌పేట్‌కు చెందిన అన్వేష్ దంపతుల కూతురుకు అనారోగ్యం కారణంగా బుధవారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ట్రస్టు ద్వారా రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు ఆహ్వాన పత్రాల అందజేత





ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను ఆహ్వానిస్తున్న జెండాబాలాజీ ఆలయ అధికారులు.. బోధన్ ఎమ్మెల్యేతో అధికారులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో ఈనెల 23న నిర్వహించే వైకుంఠ ఏకాదశి కార్యక్రమంలో పాల్గొనాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. ఈమేరకు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో వారు ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయం చైర్మన్ జాలిగాం గోపాల్, ఈవో వేణు, ధర్మకర్తలు యమగంటి రామగౌడ్, తుమ్మ నాగభూషణం, అర్చకులు నాగరాజాచార్యులు, ఆలయ సిబ్బంది ఆంజనేయులు, ప్రశాంత్ ఉన్నారు.

బోధన్ ఎమ్మెల్యేకు..

నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంఠేశ్వర్ ఆలయంలో ఈ నెలా 24న జరిగే సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ చైర్మన్లు ఆహ్వానించారు. ఈమేరకు బుధవారం వారు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానం పలికారు. ఆలయ కమిటీ చైర్మన్ బిల్లా మహేష్, ఈవో వేణు, ఆలయ అర్చకులు సుహాస్, మకరంద్, సిబ్బంది అమ్మరావు పాల్గొన్నారు.

అక్రమ నల్లా కనెక్షన్లపై విచారణ చేపట్టాలి

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: నగరంలో అక్రమ నల్లా కనెక్షన్లపై కమిషనర్ మంద మకరందు ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని అక్రమ నల్లా కనెక్షన్లపై బుధవారు సాక్షిలో 'అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలేవి' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి కమిషనర్ స్పందించి, నగరంలో అక్రమ కుళాయిలు ఎన్ని ఉన్నాయో ఆరాతీయాలని, మున్సిపల్‌కు ప్రతినెల రావాల్సిన ఆదాయానికి ఎవరు గండి కొడుతున్నారో విచారించాలని ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈని ఆదేశించారు. అక్రమ కనెక్షన్ల వివరాలు రాబట్టాల్సిందేనని స్పష్టం చేశారు. నగరంలోని జోన్–3, జోన్–5లే కాకుండా అన్ని జోన్ పరిధిలో అక్రమ నల్లకుళాయిలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

'మెడికల్ రిప్స్' సమస్యలు పరిష్కరించాలి



నగరంలో నిరసన తెలుపుతున్న మెడికల్ రిప్రజెంటేటివ్స్

ఖలీల్‌వాడి: మెడికల్ రిప్రజెంటేటివ్స్ సమస్యలను ఫార్మా కంపెనీలు వెంటనే పరిష్కరించాలని నిజామాబాద్ మెడికల్ రిప్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు నగరంలోని ప్రభుత్వ పింఛనుదారుల భవనం ఎదుట నిరసన తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీ ఐఏ మేనేజ్‌మెంట్ నిఘా పేరిట అరాచకాలు చేస్తున్నవని విమర్శించారు. లక్ష్యాలు పేరిట ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నవని ఆరోపించారు. అనంతరం వీరి నిరసనకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ సంఘీభావం తెలిపి, మాట్లాడారు. మెడికల్ రిప్స్ న్యాయమైనా డిమాండ్లు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు శ్రీనివాస్, వీపీ కరీముల్లా, సంపత్, శ్రీపాద్, లక్ష్మీకాంత్, మణిదీప్, శ్రీనివాస్, జగదీష్, గిరీష్ పాల్గొన్నారు.

నియామకం

నిజామాబాద్‌అర్బన్: ఎంఎస్‌ఎఫ్(మహాజన సోషలిస్టు పార్టీ) జిల్లా అధ్యక్షుడిగా సరికెల పోశెట్టి నియమితులయ్యారు. నగరంలని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో ఆయనను నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మంద ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగనర్సయ్య ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా దుబ్బాక సంజీవ్, కార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా ముత్తెన్నలు ఎన్నికయ్యారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	75	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	45	75	ఆలుగడ్డ	16	35
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,800	వెండి (కిలో)	77,100
22 క్యారెట్స్	57,905		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	అక్వామెన్ (ఇంగ్లీష్-3డీ)-10.30. 7.50 హాయ్ నాన్న(తెలుగు)-1.30 10.35 యానిమల్(తెలుగు)-4.25
స్క్రీన్-3	డుంకీ(హిందీ)-10.20.1.25 .4.25.7.30.10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డుంకీ(హిందీ)-9.10.12.30. 3.50.7.10.10.30
స్క్రీన్-2	డుంకీ(హిందీ)-10.25 అక్వామెన్(ఇంగ్లీష్-3డీ)-1.45.4.30. 7.15. 10.00
స్క్రీన్-3	డుంకీ(హిందీ)-11.30.2.50.6.10. 9.30
స్క్రీన్-4	హాయ్ నాన్న(తెలుగు)-12.00. 7.15 యానిమల్(తెలుగు)-3.15.10.30
దేవి	హాయ్ నాన్న(తెలుగు)
నటరాజ్	యానిమల్(హిందీ)
లలితామహల్	యానిమల్(తెలుగు)
విజయ్	ఎక్స్‌ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)

విద్యార్థులకు దుస్తులు, బుక్స్ పంపిణీ

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవతాసదన్ విద్యార్థులకు బుధవారం దుస్తులు, నోట్ పుస్తకాలను సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేశారు. సొసైటీ చైర్మన్ ఆర్ నర్సయ్య, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ఆనంద్ కుమార్, మానవతా సదన్ సిబ్బంది సుధాకర్‌రావ్, రమేష్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలో బ్యాంకింగ్ సేవలపై పాఠశాల విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ పృథ్వీరాజ్ వివరించారు. బ్యాంకు విధులు, బాధ్యతలు, ప్రభుత్వ పథకాలను వివరించారు. విద్యార్థులకు ఉచితంగా బుక్స్, ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. హెచ్‌ఎం పురుషోత్తమ చారీ, ఎస్‌ఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

'లంబాడాలకు' మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

నిజామాబాద్‌అర్బన్: లంబాడా సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నేనావత్ జైత్రమ్ రాథోడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే లంబాడాల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా పాటించాలన్నారు. జాతీయ అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్‌కి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలన్నారు.